క్లుప్తంగా

అభినందనలు



సూపరింటెండెంట్ అప్పలనాయుడును అభినందిస్తున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సంబంగి అప్పలనాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ.. విజయనగరం, పార్వతీపురం - మన్యం జిల్లాకు ప్రభుత్వ వైద్యకళాశాల సేవలు అత్యంత విలువైనవని, రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో సేవలు పొందుతున్న గిరిజన రోగుల సంఖ్య వివరాలపై ఆరా తీశారు. వారి సౌలభ్యం కోసం ఆస్పత్రిలో ట్రైబల్ సెల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, సూపరింటెండెంట్ హోదాలో సెల్ ఏర్పాటుకు కృషి చేయాలని అప్పలనాయుడును సూచించారు.

సమస్యల్లేని నగరంగా తీర్చిదిద్దుతా....

- ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: మరోసారి తనకు అవకాశం ఇస్తే సమస్యల్లేని నగరంగా తీర్చిదిద్దుతానని విజయనగరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 17వ డివిజన్ పుత్సలవీధిలో, 14వ డివిజన్ కుమ్మరవీధి, 26వ డివిజన్ ఎలుగుబంటి వారి వీధి, 33, 47వ డివిజన్‌లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019లో తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే సామాన్యుడి పాలన ఏ విధంగా ఉందో ప్రజలు గమనించారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో సుపరిపాలన సాగిందని...మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఎస్‌వీవీ రాజేష్, ఆశపు సుజాత, పట్నాన పైడిరాజు, యవర్ల విజయలక్ష్మి, కుమారస్వామి, జీవీ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలి..

డెంకాడ: ప్రజలు సుఖశాంతులతో ఉండాలన్న ఆకాంక్షతో పని చేసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అక్కివరంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలను మాయ మాటలతో నిత్యం మోసం చేసే కూటమి ఒక పక్క.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేసిన జగనన్న మరోపక్క ఉన్నారని... ప్రజలు తెలివిగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారులు బడ్డుకొండ మణిదీప్, ప్రదీప్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కుమారుడు బెల్లాన వంశీకృష్ణ, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బాలి సత్యనారాయణ, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి..

విజయనగరం రూరల్: సంక్షేమ రథసారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ కన్వీనర్లతో పట్టణంలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామి గెలుపులో బూత్ కమిటీ కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈసారి ఎన్నికల్లో అమలుకు సాధ్యమైన హామీలనే మేనిఫెస్టోలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పొందుపరిచారని, అదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

నెల్లిమర్ల: సార్వత్రిక ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆర్‌ఓ ఎం.నూకరాజు సూచించారు. నియోజకవర్గ స్థాయిలో పీఓ, ఏపీఓలకు స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున ఎటువంటి గొడవలు జరగకుండా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓ డి. ధర్మరాజు, ఎన్నికల డీటీ వీవీఎస్ఎన్ మూర్తి, శిక్షకులు సీహెచ్ ఆనంద్‌మూర్తి, పి. త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంతమంది జట్టు కట్టినా విజయం జగనన్నదే..

- నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు



సభకు హాజరైన ప్రజలు



రావివలస ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జత కట్టి వచ్చినా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అమటాంరావివలస, పోలిపల్లి, గూడెప్పవలస, దల్లిపేట, బైరెడ్డిపాలెం, రెడ్డికంచేరు, చేపలకంచేరు, పోలిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులకు ప్రజలు పూలమాలలు వేస్తూ, హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బడ్డుకొండ ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన జగనన్నకు మద్దతు పలకాలని సూచించారు.

గత టీడీపీ ప్రభుత్వ హయంలో జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులకు మాత్రమే లబ్ధి జరిగిందన్నారు. సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీని ఆదరించాలని, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు, పడాల భానుప్రకాష్, ఉప్పాడ శివారెడ్డి, కొండపే లక్ష్మణ్‌రెడ్డి, దల్లి శ్రీనివాసరావు, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, బైరెడ్డి ప్రభాకరరెడ్డి, బైరెడ్డి రమణ, శీరపు గురునాథ్‌రెడ్డి, అరజర్ల నరసింగరావు, కర్రోతు వెంకరమణ, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, ఉప్పాడ విజయభాస్కరరెడ్డి, అప్పురభుక్త పైడినాయుడు, దంతులూరి రావాడబాబు, గరే మురళీమోహనరావు, కొండపు కొత్తయ్యరెడ్డి, పిడుగు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్న వారిని ఆదరించండి..



కొత్తపేట ప్రాంతంలో కోలగట్ల వీరభద్రస్వామికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

విజయనగరం: అందుబాటులో ఉన్న వ్యక్తులను ఆదరించండి... ఆపదలో ఆదుకున్న వారిని ఆశీర్వదించండి.... త్వరలో జరగనున్న ఎన్నికలలో కోలగట్ల వీరభద్రస్వామిని మరోసారి గెలిపించండి... అంటూ కొత్తపేటలో ఎన్నికల ప్రచారం సాగింది. కొత్తపేట నీళ్లట్యాంక్ నుంచి బుధవారం సాయంత్రం ప్రారంభమైన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. అంతకుముందు నగర మేయర్ విజయలక్ష్మి, కోలగట్ల కుమార్తె, అల్లుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్, తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు, కోలగట్ల సమర్థతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ, తన తండ్రి కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజాభిమానం చూరగొన్న నాయకుడన్నారు. సామాన్య వ్యక్తి శాసనసభ్యుడు అయితే ఏ విధంగా అభివద్ధి చేస్తారో చేసి చూపించారన్నారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కోలగట్లను గెలిపించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ ఇసరపు రేవతీదేవి మాట్లాడుతూ.. తమ డివిజన్ అభివృద్ధికి కోలగట్ల వీరభద్రస్వామి చేసిన కృషి మరువరానిదన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇసరపు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలి..

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



మొయిదలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మొయిద, పూతికపేట, గరికిపేట, పారసాం, బూరాడపేట, చంద్రంపేట, కొండవెలగాడ, తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశమై..ఓటర్ల జాబితాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. సీఎం జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ఎటువంటి లంచాలు తీసుకోకుండా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించాం కాబట్టే వైఎస్సార్‌సీపీ నాయకులు ధైర్యంగా ఓట్లు అడుగుతున్నారని చెప్పారు. జనసేన అభ్యర్థికి ఇక్కడ ఓటు అడిగే హక్కు లేదని, ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తులకు ఓట్లతో బుద్ధి చెప్పాలని సూచించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడును, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, సీనియర్ నాయకుడు దంతులూరి గిరిబాబు, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నాయకులు పెనుమత్స సంతోష్‌బాబు, అట్టాడ కృష్ణ, కోట్ల పైడినాయుడు, చనమళ్ల తులసి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసే వ్యక్తులను ఎన్నుకోండి..

- ప్రజల మధ్యనే ఉంటూ నగరాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తి కోలగట్ల
- ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వండి
- డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

ప్రచార పర్వం



విజయనగరం: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులను ఎన్నుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని వీటీ అగ్రహారంలో బుధ వారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేసిన అభివృద్ధిని చూసి కోలగట్ల వీరభద్రస్వామిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో వచ్చి, ఆ తర్వాత నియోజకవర్గం ముఖం చూడని వ్యక్తులను తరిమి కొట్టాలని సూచించారు. అంతకుముందు స్థానిక మహిళలు ఆమెకు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని వివరిస్తాం..

విజయనగరం: విజయనగరంలో కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లి మరలా ఆయన్ను గెలిపించుకుంటామని మాజీ మహిళా కౌన్సిలర్లు అన్నారు. కోలగట్ల నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లెంక వరలక్ష్మి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగించారని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించి వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. మాజీ కౌన్సిలర్ గదుల సత్యలత మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామన్నారు. మాజీ కౌన్సిలర్లు పొట్నూరు పద్మ, సునీత మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పాలన అందించిన జగన్ మోహన్‌రెడ్డి ప్రజాదరణ బాగా ఉందని, వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, దుక్క లక్ష్మి, పిలక దేవి, కోరాడ రాజు, కిలపర్తి లక్ష్మి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్లు

ప్రజలు బాగు కోరుకునే జగన్‌ను గెలిపించాలి..

డెంకాడ: ప్రజలు బాగుండాలని కోరుకునే వ్యక్తి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రానున్న ఎన్నికల్లో ఆయన్ను గెలిపించాలని జోన్-2 ఐటీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్ అన్నారు. వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరుతూ మండలంలోని గంట్లాంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, నాయకులు రమణరాజు, చిక్కాల జనార్ధనరావు, రాంపిల్లి లోకేష్, పతివాడ కృష్ణవేణి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: గంట్లాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు తదితరులు

బంగార్రాజుపేటలో..

మండలంలోని బంగార్రాజుపేటలో నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారుడు బడ్డుకొండ ప్రదీప్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కుమారుడు బెల్లాన వంశీకృష్ణ, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సాడి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..



సన్మానం పొందిన క్రీడాకారులతో వీసీ పీకే మహంతి

నెల్లిమర్ల రూరల్: క్రీడల్లో విద్యార్థులు రాణించాలని సెంచూరియన్ వైస్ చాన్సలర్ ప్రశాంత కుమార్ మహంతి సూచించారు. మండలంలోని టెక్కలి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో క్రీడల్లో రాణించిన పలువురు విద్యార్థులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా జాతీయ స్థాయి క్రీడల్లో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడం ఆనందదాయకమన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ, క్రీడాకారులు సానుకూల దృక్పథాన్ని కలిగి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, క్రీడల డైరెక్టర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి..

పూసపాటిరేగ : ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి. మాధురి అన్నారు. సోమవారం స్థానిక జాతీయరహదారి వంతెన వద్ద ఓటు హక్కువినియోగంపై కళాజాతతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించరాదన్నారు. కార్యక్రమంలో డెంకాడ డీటీ సూర్యకాంతం , వీఆర్‌ఓ రామకృష్ణ, కార్యదర్శి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

- వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు



పార్టీ ప్రచార వాహనాలు ప్రారంభిస్తున్న పార్టీ నగర అధ్యక్షుడు, సీనియర్ కార్పొరేటర్లు

విజయనగరం: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ విజయనగరం నగర అధ్యక్షుడు ఆశపు వేణు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసం వద్ద పార్టీ ప్రచార వాహనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ.. ఐదేళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలన సాగిందన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, కోలగట్ల వీరభద్రస్వామితోనే సాధ్యమని స్పష్టం చేశారు. కాబట్టి ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ శెట్టి వీరవెంకటరాజేష్, సీనియర్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో జోష్

- ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు



ప్రచారంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు (ఫైల్)

పూసపాటిరేగ: నెల్లిమర్ల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు ఎన్నికల ప్రచారంలో రేసుగుర్రంలా దూసుకుపోతున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఐదేళ్ల పాటు జనరంజక పాలన అందించారు. ఆయన పాలనలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. సుమారు నెల రోజుల నుంచి అవిశ్రాంతంగా ప్రజలతో మమేకమవుతున్న తీరు, ప్రజల నుంచి వస్తున్న ఆదరణ పట్ల వైఎస్సార్‌సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని ఏ గ్రామంలో చూసినా ప్రజలు కచ్చితంగా చెబుతున్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తాయని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కులం, మతం, పార్టీలకతీతంగా ప్రతి కుటుంబంలో జగనన్న వెలుగులు నింపారని, తామంతా వైఎస్సార్‌సీపీకే ఓటు వేస్తామని లబ్ధిదారులు ముక్తకంఠంతో చెబుతున్నారు.